


# మన మహతి న్యూస్

సత్యం... సమగ్రత... సమాజం కోసం...

నిజమైన వార్తలు | నిర్భీక విశ్లేషణ | ప్రజల గొంతుక




ఎడిటర్ :డాక్టర్. ప్రకాష్ జాదవ్ | గురువారం అక్టోబర్ 22, 2026 | సంపుటి : 01 సంచిక : 248 | పేజీలు 8 వెల-5/-MANAMAHATINEWS.COM

## నామినేషన్ల గడువు పొడిగింపుపై పిటిషన్..
## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



దిల్లీ: ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 19 చోట్ల తమను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం..

మిగతాది 2లో

# అలాంటి కుట్రల్ని సహించేది లేదు..
# దేశం కోసం ఏకం కావాలి: ప్రధాని మోదీ

**దేశాన్ని విభజించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.**

**అలాంటి వారిని వదిలిపెట్టేదిలేదన్న సంకల్పం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.**

**శత్రువులను దేశమంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.**

**తూర్పు దిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.**

"దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. శత్రువు ఎంత శక్తిమంతుడైనా సత్యం, మానవతతో నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుంది. భారతీయ తాత్విక చింతనలో దసరా స్ఫూర్తి ఎప్పటికీ అంతర్భాగంగా ఉంటుంది. దసరా వేడుకలు దేశమంతటినీ ఏకం చేస్తాయి.



2లో

# వాయు కాలుష్యం ఎఫెక్ట్..
# మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!



2లో

దిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది.

### అమెరికాలోని ప్రతి పిల్లాడికీ స్పేస్‌ఎక్స్ షేరు..
## ఎలాన్ మస్క్ ప్రకటన

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలక ప్రకటన చేశారు.



2లో

## అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యం



2లో

**"పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.. 4,773 కానిస్టేబుల్ సహా మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను విడతల వారీగా భర్తీ చేస్తాం. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేశాం.**

హైదరాబాద్: ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. సమాజం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని సీఎం అన్నారు. ఈ ఏడాది 155 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీసుశాఖ మార్పులు చేసుకుంటోందని చెప్పారు.

# రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు:
## సీఎం చంద్రబాబు హెచ్చరించారు.

స్థానిక ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని, సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించారు.
'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



2లో

అమరావతి: స్థానిక ఎన్నికల్లో రెబల్స్ బరిలో ఉంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు హెచ్చరించారు. స్థానిక ఎన్నికల ప్రచారం, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై పార్టీ ముఖ్యనేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెబల్ అభ్యర్థులతో నామినేషన్లు ఉపసంహరింపజేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి నేతలతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.

## ఈ పత్రాలు లేకున్నా నామినేషన్ దాఖలు చేయొచ్చు: ఎస్ఈసీ




అమరావతి: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) కీలక విషయం వెల్లడించింది. నామినేషన్ దాఖలు చేసే సమయంలో కొన్ని పత్రాలు అవసరం లేదని ఎస్ఈసీ తెలిపింది. నామినేషన్లకు ఎన్‌వోసీ, నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొంది. మిగతా పత్రాలు మాత్రం ఇస్తే చాలని వివరించింది. ఎన్‌వోసీ కోసం నామినేషన్ ఆపొద్దని ఎన్నికల అధికారులను ఆదేశించింది. ఎన్‌వోసీ నిబంధన.. స్థానిక సంస్థల ఎన్నికల చట్టంలో లేదని స్పష్టం చేసింది.

## ఇండీ కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం



## డంప్‌యార్డుపై పోరు..
### ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర



2లో

జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## మన విమర్శకు కావాలి కొత్త చూపు

తెలుగులో కథలూ, కవితలూ, నవలలూ నిరంతరం వెలువడుతున్నాయి. వాటిని పరిచయం చేసే సమీక్షలూ వస్తున్నాయి. అయితే ఒక రచనలోని సాహిత్య విలువను నిర్ధారించడానికీ, దాని అంతర్గత వైరుధ్యాలను వెలికితీయడానికీ, రచయిత ప్రతిపాదించిన భావాలకూ రచన సాధించిన కళాత్మక ఫలితానికీ మధ్యనున్న అంతరాన్ని విశ్లేషించడానికీ ఎంత ప్రయత్నం జరుగుతోంది? విమర్శకులు లేరనో, విమర్శ అంతరించిపోయిందనో నిర్ధారించడం తొందరపాటు. కానీ వెలువడుతున్న విమర్శలో ఎంత భాగం పాఠకుల అవగాహనను విస్తరిస్తోంది, ఒక రచనను వాళ్ళు అంతకుముందు చూడని కోణాల్లో చూడటానికి ఎంతవరకు తోడ్పడుతోంది?

ఈ అంశంపై ఇటీవల ఆంధ్రజ్యోతి 'వివిధ'లోనే కొంత చర్చ జరిగింది. ఈ చర్చలో విమర్శకు ప్రమాణాలు అవసరమా, బహుళ ప్రమాణాల పాత్ర ఏమిటి, పరిశోధనకూ విమర్శకూ మధ్య సంబంధం ఎలాంటిది, గత విమర్శా సంప్రదాయాల నుంచి వర్తమానం ఏం స్వీకరించాలి వంటి ప్రశ్నలు ముందుకొచ్చాయి. ఈ చర్చలోని భిన్నాభిప్రాయాలను ఒకే తీర్పుతో పరిష్కరించలేం. ఒకే ప్రమాణాన్ని అన్ని రచనలకూ వర్తింపజేయడమూ సరికాదు; అలా అని ప్రతి రచన తనకంటూ ఒక ప్రమాణాన్ని సృష్టించు కుంటుందని చెప్పి మూల్యాంకన బాధ్యత నుంచీ తప్పించుకోలేం. ప్రమాణాలు బహుళంగా ఉండవచ్చు. కానీ వాటి అన్వయం తార్కికంగా ఉండాలి. విమర్శకులు తాము ఎంచుకున్న ప్రమాణం ఏమిటో, దాన్ని రచనకు ఎందుకు వర్తింపజేస్తున్నారో, తమ నిర్ణయానికి పాఠ్యంలో ఎట్లాంటి ఆధారాలున్నాయో వివరించాలి. ప్రమాణాల బహుళత్వం విమర్శకు స్వేచ్ఛనివ్వాలి; ఏకపక్షతకు ముసుగు కాకూడదు.

రచనలో వస్తువూ, భాషా, శిల్పం బాగున్నాయని చెప్పడం విమర్శ కాదు. అవి ఎట్లా పనిచేస్తున్నాయో నిరూపించాలి. ఉదాహరణకు, ఒక కథ కులవివక్షను వ్యతిరేకిస్తోందనుకుందాం. అందులో అణచివేతకు గురైన పాత్ర బాధను రచయిత హృదయవిదారకంగా చిత్రించవచ్చు. కానీ ఆ పాత్ర కథలో తన జీవితాన్ని తానే నడిపించే వ్యక్తిగా నిలుస్తోందా? తన నిర్ణయాలతో, కోరికలతో, ఆలోచనలతో కథా గమనాన్నే ప్రభావితం చేస్తోందా? లేక ఆధిపత్య వర్గానికి చెందిన మరో పాత్రలో పరివర్తన తీసుకురావడానికి మాత్రమే ఉపయోగపడుతోందా? రెండో పరిస్థితిలో రచయిత ప్రకటించిన సామాజిక నిబద్ధతకూ, కథా నిర్మాణం సాధించిన ఫలితానికీ మధ్య వైరుధ్యం ఉండవచ్చు. అణచివేతను ఖండించే రచన సైతం అణచివేతకు గురైన పాత్రకు స్వతంత్రతను నిరాకరించవచ్చు. ఈ వైరుధ్యాన్ని గుర్తించడం రచయిత ఉద్దేశాన్ని అనుమానించడం కాదు; ఆ ఉద్దేశం కళాత్మకంగా ఎంతవరకు సాకారమైందో పరిశీలించడం. ఇక్కడే సమీక్షకుడికీ విమర్శకుడికీ మధ్య తేడా తెలుస్తుంది. కథలో కులవివక్ష ఉందని గుర్తించడం ఒక విషయం; ఆ వివక్షను కథ ఏ దృక్కోణం నుంచి చిత్రించిందో, బాధిత పాత్రకు ఎంత స్వరాన్నిచ్చిందో, కథ ముగింపు మొదట ప్రతిపాదించిన విలువలను బలపరుస్తోందో బలహీనపరుస్తోందో విశ్లేషించడం మరో విషయం. విమర్శ రెండో పని చేయాలి. అయితే పాత్రకు స్వతంత్రత లేకపోవడం రచయిత దృక్పథ పరిమితి కావచ్చు; లేదా పాత్ర అనుభవిస్తున్న అణచివేతను ఉద్దేశపూర్వకంగా ప్రతిబింబించే కథన వ్యూహం కావచ్చు. ఈ రెండింటి మధ్య తేడాను నిర్ధారించకుండా రచనకు తీర్పు ఇవ్వడం కూడా తొందరపాటే. విమర్శకు కావాల్సింది లోపాలను వెతికే చూపు మాత్రమే కాదు; ఒక అంశం లోపమా, కళాత్మక వ్యూహమా అని తేల్చగల వివేచన. ఈ దృష్టితోనే వెల్చేరు నారాయణరావు 'తెలుగులో కవితా విప్లవాల స్వరూపం' లాంటి గ్రంథాల్ని చదవాలి. కాలానుగుణంగా కవిత్వ సరళిలో వచ్చిన మార్పును కొత్త వస్తువుల్నీ, కొత్త పదాల్నీ ప్రవేశించడానికే పరిమితం చేయకుండా, సాహిత్య సంప్రదాయాలూ, అభిరుచులూ, విలువలూ మారే విస్తృత ప్రక్రియగా పరిశీలించడానికి ఆ గ్రంథం ఉపయోగపడుతుంది. అలాగే రాచమల్లు రామచంద్రారెడ్డి విమర్శలోని నిర్దిష్టమైన అభిప్రాయ ప్రకటనా, వాదనను తార్కికంగా నిర్మించే పద్ధతీ అధ్యయనం చేయదగినవి. అయితే ఈ గత విమర్శకుల పద్ధతుల్ని నేటి రచనలన్నింటికీ యథాతథంగా వర్తింపజేయడం వీలవదు. పాత ప్రమాణాల్ని పూర్తిగా వదిలేయాల్సిన అవసరమూ లేదు. వాటి పరిమితులను గుర్తించి, మారిన సామాజిక అనుభవాల వెలుగులో పునఃపరిశీలించాలి. సంప్రదాయం విమర్శకు పునాది కావచ్చు; అది కొత్త ప్రశ్నలకు అడ్డుకట్ట కాకూడదు. దళిత, స్త్రీవాద, బహుజన, ముస్లిం, ప్రాంతీయ అస్తిత్వ సాహిత్యాలు తెలుగు విమర్శ పరిధిని విస్తరించాయి. గతంలో సాధారణ మానవ అనుభవంగా పరిగణించిన అనేక అంశాల వెనుక కులమూ, లింగమూ, వర్గమూ, మతమూ, ప్రాంతాల ఆధారంగా ఏర్పడిన అసమానతలను గుర్తించడానికి అవి కొత్త పరికరాలను అందించాయి. అయితే ఒక రచన నిర్దిష్ట అస్తిత్వానికి ప్రాతినిధ్యం వహిస్తున్నంత మాత్రాన విమర్శకు అతీతం కాదు. సామాజికంగా అవసరమైన రచన కళాత్మకంగానూ బలహీనమై ఉండవచ్చు. కళాత్మకంగా ప్రభావవంతమైన రచనా సామాజికంగానూ ప్రశ్నించదగిన భావాలనే సమర్థించవచ్చు. ఈ రెండు అవకాశాలనూ విమర్శ తెరిచి ఉంచాలి. అస్తిత్వ సాహిత్యాన్ని దాని సామాజిక నేపథ్యం నుంచి వేరు చేసి చూడటం ఎంత పొరపాటో, దాని సామాజిక ప్రాధాన్యమే కళాత్మక మూల్యాంకనానికి సరిపోతుందని భావించడమూ అంతే పొరపాటు. స్త్రీల అణచివేతను చిత్రించే కథలో స్త్రీ పాత్రకు నిర్ణయాధికారం లేకపోవడం రచయిత ఉద్దేశపూర్వకంగా చిత్రించిన సామాజిక వాస్తవమా, లేక రచయిత దృక్పథంలోని పరిమితా? ఈ ప్రశ్నకు సమాధానం కథలోని ఒక సంఘటనను విడిగా పరిశీలించడం ద్వారా మాత్రమే దొరకదు. పాత్రల మధ్య అధికార సంబంధాలూ, కథకుడి వ్యాఖ్యానమూ, పాత్రల నిర్ణయాలూ, కథా గమనమూ, ముగింపూ.. వీటన్నింటినీ కలిపి చదవాలి. అలాగే రచయిత అభిప్రాయాన్నీ కథకుడి వ్యాఖ్యానాన్నీ పాత్ర దృక్పథాన్నీ ఒకటిగా భావించకూడదు. ఒక పాత్ర పక్షపాతంతో మాట్లాడినంత మాత్రాన రచయితా అదే పక్షపాతాన్ని సమర్థిస్తున్నాడని నిర్ధారించలేం. రచనను సమగ్రంగా చదవడమంటే దానిలో వ్యక్తమైన అభిప్రాయాలతో పాటూ, కథన క్రమంలో మౌనంగా మిగిలిపోయిన అనుభవాలనూ, విస్మరించబడిన అవకాశాలనూ పరిశీలించడం.

సమకాలీన విమర్శ ఎదుర్కొంటున్న మరో సమస్య పుస్తక ప్రచారానికీ స్వతంత్ర సాహిత్య పరిశీలనకూ మధ్యనున్న అంతరం తగ్గిపోవడం. 2025 ఫిబ్రవరి 'ఈమాట' వెబ్‌మేగజైన్ సంపాదకీయం, పుస్తకాల ముందుమాటలూ బ్లర్బ్‌లే సమీక్షలనూ, విమర్శలనూ వెనక్కి నెట్టేస్తున్న ధోరణిని ప్రస్తావించింది. ప్రచురణకూ, పుస్తక విక్రయానికీ ప్రచారం అవసరమే. సమస్య ప్రచారం కాదు; ప్రచార వ్యాఖ్యను స్వతంత్ర మూల్యాంకనంగా చూపడం. రచయితతో వ్యక్తిగత పరిచయమూ, సాహిత్య సంస్థలతో అనుబంధమూ, భావజాల సాన్నిహిత్యాలూ విమర్శకుల నిర్ణయాల్ని ప్రభావితం చేసినప్పుడు రచనకన్నా రచయితకే ప్రాధాన్యం పెరిగే ప్రమాదముంది. రచయితను ప్రశంసించడం ద్వారా ఏర్పడిన సంబంధం రచనను ప్రశ్నించాల్సిన సందర్భంలో విమర్శకుల్ని వెనక్కి లాగకూడదు.

సోషల్ మీడియా ఈ సమస్యకు మరో కోణాన్ని జోడించింది. గతంలో పత్రికల్లో చోటుదొరకని పాఠకులు సైతం ఇప్పుడు అభిప్రాయాలను నేరుగా ప్రకటించ గలుగుతున్నారు. ఇది సాహిత్య చర్చకు విస్తృతిని ఇచ్చింది. ఐతే ప్రశంసల సంఖ్యను సాహిత్య విలువకు ప్రమాణంగా భావించడమూ, తీవ్రమైన పదజాలాన్ని లోతైన విమర్శగా పొరబడటాల్లాంటి ధోరణులూ కనిపిస్తున్నాయి. ఒక పుస్తకానికి వందలాది ప్రశంసలు రావడం దాని కళాత్మక విలువను నిరూపించదు; దానిపై వచ్చిన ప్రతికూల వ్యాఖ్యా విమర్శాత్మకంగా సరైనదనీ చెప్పలేం. ప్రశంసకైనా, నిరాకరణకైనా రచనలో ఆధారాలు చూపించాల్సిందే. విమర్శకుల విశ్వసనీయత, వారి తీర్పు ఎంత కఠినంగా ఉందన్నదానిపై కాకుండా, ఆ తీర్పును ఎంత సమర్థంగా నిరూపించారన్నదానిపై ఆధారపడాలి.

కృత్రిమ మేధస్సు వాడకం పెరుగుతున్న నేపథ్యంలో ఈ బాధ్యత మరింత కీలకం. కథ సారాంశాన్ని చెప్పడమూ, పాత్రల్ని వర్ణించడమూ, సిద్ధాంత పదాల్ని జోడించడమూ ఇప్పుడు సులభం. కానీ ఒక చిన్న సంఘటన మొత్తం కథ అర్థాన్ని ఎట్లా మార్చిందో గుర్తించడమూ, రచయిత చెప్పదలచుకున్నదానికీ కథ వాస్తవంగా వ్యక్తం చేస్తున్నదానికీ మధ్య తేడాను నిరూపించడమూ-- స్వతంత్ర పఠనాన్నీ, సందర్భ పరిజ్ఞానాన్నీ, తార్కిక విశ్లేషణనూ కోరతాయి. టెక్నాలజీని వాడుకోవటం తప్పు కాదు. దాని ద్వారా దొరికిన సమాచారాన్ని పరిశీలించకుండా స్వీయ విశ్లేషణగా ప్రకటించడం మాత్రం సమస్యే. టెక్నాలజీ ఎంత పెరిగినా, విమర్శలో పాఠ్యాధారాల బాధ్యతను అది భర్తీ చేయలేదు.

విమర్శకు సిద్ధాంతం అవసరమే. అయితే, సిద్ధాంతాన్ని నిరూపించడానికి రచనను సాధనంగా మార్చకూడదు; రచనను అర్థం చేసుకోవడానికి మాత్రమే సిద్ధాంతాన్ని ఆశ్రయించాలి. ముందుగానే ఏర్పరచుకున్న అభిప్రాయానికి అనుకూలమైన అంశాలను మాత్రమే ఎంచుకుంటే, విమర్శ తన పరిశీలనా సామర్థ్యాన్ని కోల్పోతుంది. రచన తమ అంచనాలను తప్పని నిరూపించినప్పుడు, విమర్శకుడు ఆ విషయాన్ని ఒప్పుకోగలగాలి. ఒక సిద్ధాంతం రచనలోని కొన్ని కోణాలను వెలుగులోకి తెచ్చి, మరికొన్నింటిని వివరించలేకపోతే ఆ పరిమితిని గుర్తించాలి. విమర్శకుల మేధో నిజాయితీ అంటే తమ అభిప్రాయాన్ని బలంగా ప్రకటించడం మాత్రమే కాదు; దానికి వ్యతిరేకంగా నిలిచే పాఠ్యాధారాలనూ న్యాయబద్ధంగా పరిగణించడం.

తెలుగు సాహిత్యానికి ఇప్పుడు అవసరమైనది రచయితల సంఖ్యకు తగ్గట్టు సమీక్షకుల సంఖ్య పెరగడం మాత్రమే కాదు. ఒకే రచనపై భిన్న పరిశీలనలు రావాలి,

## రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు:

# చంద్రబాబు హెచ్చరిక

మొదటిపేజీ తరువాయి

అమరావతి: స్థానిక ఎన్నికల్లో రెబల్స్ బరిలో ఉంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు హెచ్చరించారు. స్థానిక ఎన్నికల ప్రచారం, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై పార్టీ ముఖ్యనేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెబల్ అభ్యర్థులతో నామినేషన్లు ఉపసంహరింపజేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి నేతలతో సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జనసేన, భాజపా అధికారిక అభ్యర్థులున్న చోట కూడా రెబల్స్ లేకుండా చూడాలని పార్టీ నేతలను సీఎం ఆదేశించారు.

స్థానిక ఎన్నికల్లోనూ ప్రజల ఆశీర్వాదం పొందాలని, సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ప్రజలకు వివరించాలని చంద్రబాబు సూచించారు. 'చెప్పాం.. చేస్తున్నాం' అనే నినాదంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కూటమి పార్టీలతో మిత్రధర్మం పాటిస్తూ క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలని ఆదేశించారు. టికెట్లు దక్కని ఆశావహులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని, ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులనే ఎంపిక చేయాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు

# డంప్‌యార్డుపై పోరు..

## ఈ నెల 27 నుంచి ఎంపీ ఈటల పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: జవహర్ నగర్ డంప్‌యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. డంప్ యార్డు నుంచి వెలువడుతున్న మీథేన్ గ్యాస్‌తో పరిసర ప్రాంతాల ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 23న జవహర్ నగర్ బాధితులతో సమావేశం, 25న పర్యావరణవేత్తలు, మేధావులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 27 నుంచి డంప్ యార్డుకు వ్యతిరేకంగా పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. చెత్త నిర్వహణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని ఎంపీ డిమాండ్ చేశారు.

## నామినేషన్ల గడువు పొడిగింపుపై పిటిషన్..

# సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి



దిల్లీ: ఏపీలోని మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలుకు గడువు పొడిగించాలన్న వైకాపా పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 19 చోట్ల తమను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని ఆ పార్టీ తన పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం.. నామినేషన్ల గడువు మొత్తంగా వాయిదాకు, పొడిగింపునకు నిరాకరించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని ఫిర్యాదు చేసిన చోటే పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని ఆదేశించింది.

నామినేషన్లపై ఇప్పటికే ఫిర్యాదులు అందిన చోటే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నామినేషన్లకు అవకాశం కల్పిస్తే జిల్లా కలెక్టర్ వద్ద కూడా దాఖలుకు పరిశీలించాలని, దీనిపై గురువారంలోపు నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీకి సూచించింది. మరోవైపు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన గడువును ఈనెల 25 వరకు సుప్రీంకోర్టు పొడిగించింది. కోర్టుల్లో కేసులు వేయడం తప్ప.. ఎక్కడా ఫిర్యాదులు చేయలేదని ఎస్ఈసీ తెలిపింది. తమ ఆదేశాలపై తీసుకున్న చర్యలపై ఈనెల 27న నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

విచారణ సందర్భంగా వైకాపా ఎంపీలు, నేతలు పలుచోట్ల వ్యవహరించిన తీరును రాష్ట్ర ఎన్నికల సంఘం తరపు న్యాయవాదులు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నామినేషన్ కేంద్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులు చేసిన అరాచకాలను వివరించారు. నామినేషన్ కేంద్రంలో ఉన్న వారిని కారుతో ఢీ కొట్టించిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 15, 16వ తేదీల్లో దురుద్దేశంతో తీవ్ర హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని.. రాజకీయ కుట్రకు తెరలేపారని ఎస్ఈసీ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా తెలిపారు. వైకాపా అరాచకంతో భద్రత మధ్య ప్రజలను తరలించాల్సి వచ్చిందన్నారు. పంజాబ్‌లోని పఠాన్‌కోట్ ప్రాంతం నుంచి మారణాయుధాలతో దుండగులను వైకాపా దిగుమతి చేసుకుందని.. వారిని పోలీసులు అరెస్ట్ చేశారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పంజాబ్ నుంచి వచ్చిన అంతర్రాష్ట్ర ముఠాల దగ్గర ఆయుధాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం ఎక్కడా రాజీ పడలేదని ప్రభుత్వం తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు.

## అలాంటి కుట్రల్ని సహించేది లేదు..

## దేశం కోసం ఏకం కావాలి: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశాన్ని విభజించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. అలాంటి వారిని వదిలిపెట్టేదిలేదన్న సంకల్పం తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. శత్రువులను దేశమంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు. తూర్పు దిల్లీలో జరిగిన దసరా వేడుకల్లో ప్రధాని పాల్గొని ప్రసంగించారు.

“దసరా అనేది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక. శత్రువు ఎంత శక్తిమంతుడైనా సత్యం, మానవతతో నిలబడినప్పుడు అంతిమ విజయం మనదే అవుతుంది. భారతీయ తాత్విక చింతనలో దసరా స్ఫూర్తి ఎప్పటికీ అంతర్భాగంగా ఉంటుంది. దసరా వేడుకలు దేశమంతటినీ ఏకం చేస్తాయి. సుపరిపాలనకు రామరాజ్యం విజయవంతమైన నమూనా. మనందరి ముందు వికసిత్ భారత్ అనే లక్ష్యం ఉంది. ఈ లక్ష్య సాధనకు రాముడి నుంచి స్ఫూర్తి పొందాలి. కష్టాలు మన ప్రయాణాన్ని అడ్డుకోలేవని శ్రీరాముడే ప్రవచించారు. రామరాజ్యంలో ఎవరిపట్లా వివక్ష ఉండదు. అందరికీ సమాన అవకాశాలు, న్యాయం లభిస్తాయి. అధికారం అంటే పాలించడం కాదు.. ప్రజా సంక్షేమాన్ని చేకూర్చడం.. ఇదే శ్రీరాముడి ఆదర్శం” అని మోదీ తెలిపారు. దేశ ప్రయోజనాల కోసం అన్ని సంస్థలు, రాజకీయ పార్టీలు ఏకం కావాలని, శత్రువులపై కలిసి పోరాడాలని ఈ సందర్భంగా ప్రధాని పిలుపునిచ్చారు. ఎదురయ్యే సంక్షోభం ఎంత పెద్దదైనా లేదా ఎంత కష్టమైనదైనా సరే.. ఎవరూ ఇతరులపై ఆధారపడి కూర్చోకుండా తమ సొంత శక్తిని గుర్తుంచుకోవాలన్నారు. సంకల్పాన్ని శక్తిగా మార్చుకొని కఠోర శ్రమతో పరిష్కార మార్గాలు కనుగొనాలని సూచించారు.

# వాయు కాలుష్యం ఎఫెక్ట్..

# మళ్లీ ఆంక్షల చట్రంలోకి దిల్లీ!

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో వాయు కాలుష్యం మళ్లీ పడగ విప్పుతోంది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో 'సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఈ సీజన్‌లో తొలిసారి ఆంక్షలు విధించింది. దిల్లీ - ఎన్‌సీఆర్ పరిధిలో 'గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్-1 నిబంధనలను తక్షణమే అమల్లోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు సీఏక్యూఎం ఛైర్‌పర్సన్ రాజేశ్ వర్మ అధ్యక్షతన దిల్లీ ఉన్నతాధికారులు, పలు ప్రభుత్వ ఏజెన్సీలతో సమక్షా సమావేశం జరిగింది. నగరంలో వాయు కాలుష్య సమస్యలను సమీక్షించడంతో పాటు రాబోయే రోజుల్లో కాలుష్య నివారణ చర్యల్ని బలోపేతం చేయడంపై చర్చించారు.

దిల్లీలో ఈ నెల 20న వాయు నాణ్యత సూచీ 179గా (మధ్యస్థ కేటగిరీ) నమోదు కాగా.. బుధవారం మధ్యాహ్నం 2గంటలకు 244 (పూర్ కేటగిరీ)కి ఒక్కసారిగా పెరిగిందని సీఏక్యూఎం ఓ ప్రకటనలో పేర్కొంది. రాబోయే రోజుల్లో వాయు నాణ్యత సూచీ 'పూర్' కేటగిరీలోనే ఉంటుందని భారత వాతావరణ శాఖ, ఇతర సంస్థలు అంచనా వేసినట్లు తెలిపింది. వాయు నాణ్యత మరింతగా క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్‌ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గ్రాప్-1 కింద హోటళ్లు, రెస్టారంట్లలో ఇంధనంగా బొగ్గు, వంట చెరకు వినియోగం నిషేధం, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే డీజిల్ జనరేటర్ల వాడకానికి అనుమతించడం వంటి ఆంక్షలను అమలు చేస్తున్నట్లు పేర్కొంది.

## అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి

## ప్రాధాన్యం: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గోషామహల్ పరేడ్ మైదానంలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరవీరుల స్థూపం వద్ద డీజీపీ సీవీ ఆనంద్‌తో కలిసి సీఎం నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడారు. సమాజం కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత అని సీఎం అన్నారు. ఈ ఏడాది 155 మంది పోలీసులు ప్రాణాలు కోల్పోవటం బాధాకరమన్నారు. శాంతిభద్రతలు బాగుంటేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. కొత్త సవాళ్లకు అనుగుణంగా పోలీసుశాఖ మార్పులు చేసుకుంటోందని చెప్పారు.

2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలు భర్తీ

“పోలీసు శాఖను బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 4,773 కానిస్టేబుల్ సహా మొత్తం 7,437 పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చాం. 2028 నాటికి పోలీసు శాఖలో అన్ని ఖాళీలను విడతల వారీగా భర్తీ చేస్తాం. 112 మంది డీఎస్పీలను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ చేశాం. ఈ శాఖలో ఎక్స్‌గ్రేషియాను హోదాను బట్టి రూ.కోటికి పైగా పెంచాం. దేశానికి సేవ చేసిన వారిని గుర్తించడంతో పాటు వారి కుటుంబాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. పోలీసు ఉద్యోగుల పిల్లల కోసం ప్రత్యేకంగా అంతర్జాతీయ స్థాయిలో స్కూల్‌ను ఏర్పాటు చేశాం. హోంగార్డుల కుటుంబాలకు వైద్య భద్రత కల్పించే చర్యలు చేపట్టాం. పోలీసు శాఖలో టెక్నాలజీ ఎంత పెరిగినా మానవీయ దృక్పథం తగ్గకూడదు.

రాష్ట్ర యువత మత్తుకు బానిసలు కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డ్రగ్స్ కట్టడిలో రాష్ట్ర పోలీసుశాఖ పనితీరు బాగుంది. ఉత్తమ పనితీరుతో జాతీయ స్థాయిలో తొలిస్థానం దక్కించుకుంది. ఆహార కల్తీ కట్టడికి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంది.

# వైద్యరంగంలో ఏఐ వినియోగంపై ఐఐటీ హైదరాబాద్-- అపోలో వైద్య విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**వ్యాధుల ముందస్తు గుర్తింపు, ఔషధాల అభివృద్ధి, బయోమెడికల్ పరిశోధనపై దృష్టి**

**సంగారెడ్డి , అక్టోబర్ 21,మన మహతి న్యూస్ :**





వైద్యరంగం, బయోమెడికల్ పరిశోధనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికత వినియోగాన్ని విస్తరించే లక్ష్యంతో ఐఐటీ హైదరాబాద్, అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (కూ×మీ=) సంయుక్తంగా పనిచేస్తున్నాయి. ఇందులో భాగంగా అపోలో వైద్య కళాశాలకు చెందిన చివరి సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థులు 15 మందికి సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 3 వరకు పది రోజుల పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

'ఏఐ ఇన్ మెడిసిన్, డ్రగ్ డెవలప్మెంట్ అండ్ బయాలజీ' పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యాధుల నిర్ధారణ, ఔషధాల అభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, బయోమెడికల్ పరిశోధనలో ఏఐ ఆధారిత సాంకేతికతలను ఎలా ఉపయోగించవచ్చో విద్యార్థులకు వివరించారు. క్లినికల్ వైద్య పరిజ్ఞానానికి కంప్యూటేషనల్ విధానాలను జోడించి పరిశోధన సామర్థ్యాన్ని పెంపొందించడం ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశం.

ఐఐటీ హైదరాబాద్ బయోటెక్నాలజీ విభాగం ఫ్యాకల్టీ సభ్యుడు, డీన్ (స్పాన్సర్డ్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ) ప్రొఫెసర్ జి. నరహరి శాస్త్రి పరిశోధనా బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. అపోలో సంస్థ తరఫున డీన్ డాక్టర్ కె. మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కె. అపర్ణారెడ్డి, అసోసియేట్ డీన్ (అకడమిక్స్) డాక్టర్ నీతా కుందూర్, ఫార్మకాలజీ ప్రొఫెసర్, రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ పచ్చా దొరబాబు నేతృత్వం వహించారు.

వైద్య విద్యార్థులకు సాధారణంగా క్లినికల్ పరిజ్ఞానం, ప్రాక్టికల్ నైపుణ్యాలపై శిక్షణ అందుతున్నప్పటికీ, భారీ స్థాయిలో వైద్య డేటాను విశ్లేషించడం, మెషిన్ లెర్నింగ్ నమూనాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ తక్కువగా ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ లోటును అధిగమించేలా ఉపన్యాసాలు, ప్రదర్శనలు, మార్గదర్శక సెషన్లు, ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు ఏఐ సాంకేతికతపై అవగాహన కల్పించారు.

శిక్షణలో భాగంగా విద్యార్థులు అందుబాటులో ఉన్న ఓపెన్ డేటాసెట్ల ఆధారంగా పలు పరిశోధనాత్మక ప్రాజెక్టులను చేపట్టారు. రక్త పరీక్షల పరామితుల ఆధారంగా క్యాన్సర్ను ముందుగానే గుర్తించే అవకాశాలను పరిశీలించడం, యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ సమాచారంతో యాంటీబయాటిక్స్ ఎంపికకు తోడ్పడే నమూనాలను రూపొందించడం, మెడికల్ ఇమేజింగ్ ద్వారా వ్యాధులను గుర్తించి వర్గీకరించడం, క్లినికల్, జనాభా సంబంధిత వివరాల ఆధారంగా మెటబాలిక్ వ్యాధులను అంచనా వేయడం వంటి అంశాలపై దృష్టి సారించారు.

ఏఐ నమూనాల రూపకల్పనతో పాటు వాటి ఫలితాలను వైద్యపరంగా మూల్యాంకనం చేయడంలో నిపుణుల అనుభవం కీలకమని ఈ ప్రాజెక్టులు స్పష్టం చేశాయి. భారతీయ జనాభాకు ప్రాతినిధ్యం వహించే ఓపెన్ క్లినికల్ డేటాసెట్ల కొరతను కూడా విద్యార్థులు గుర్తించారు. జీనోమిక్స్ ఆధారిత వ్యక్తిగత వైద్యం, అంటువ్యాధులు కాని వ్యాధులను ముందుగా గుర్తించడం, మెడికల్ ఇమేజ్ల విశ్లేషణ, క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో నిర్ణయాలకు సహాయపడే వ్యవస్థలు, శస్త్రచికిత్స శిక్షణలో సిమ్యులేషన్, వర్చువల్ రియాలిటీ వినియోగం వంటి రంగాలను భవిష్యత్తు పరిశోధనలకు గుర్తించారు.

ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి మాట్లాడుతూ, ఆధునిక సవాళ్లను పరిష్కరించేందుకు వివిధ శాస్త్రవిభాగాల మధ్య సమన్వయం, పరిశోధన, అభివృద్ధి చెందుతున్న ఏఐ సాంకేతికతల వినియోగం అవసరమని పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు, నిపుణులు ఐఐటీ హైదరాబాద్లోని శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని, వైద్యరంగం అభివృద్ధికి ఉపయోగపడే ఉమ్మడి పరిశోధన అవకాశాలను అన్వేషించడం సంతోషకరమని తెలిపారు.

ప్రొఫెసర్ జి. నరహరి శాస్త్రి మాట్లాడుతూ, పరిశోధన ఆధారిత ప్రాజెక్టులు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, విశ్లేషణాత్మక ఆలోచనను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ప్రాజెక్టుల ముగింపులో విద్యార్థులు తమ పరిశోధన ఫలితాలను ప్రదర్శించడంతో పాటు మూడు నిమిషాల వీడియోలను రూపొందించారని వివరించారు. వైద్యరంగంలో సాంకేతిక పరిజ్ఞానం, వివిధ శాస్త్రవిభాగాల సమన్వయం ప్రాధాన్యాన్ని ఈ అనుభవం తెలియజేస్తుందని పేర్కొన్నారు.

అపోలో ఇన్స్టిట్యూట్ డీన్ డాక్టర్ కె. మనోహర్ మాట్లాడుతూ, క్లినికల్ పరీక్షలకు సాంకేతికతను జోడించడం ద్వారా వ్యాధుల నిర్ధారణలో మరింత కచ్చితత్వాన్ని సాధించవచ్చని తెలిపారు. కుటుంబ చరిత్ర, బయోలాజికల్ మార్కర్ల ఆధారంగా మధుమేహం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించే సాధనాలు అభివృద్ధి చేస్తే ప్రజారోగ్యానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.

అసోసియేట్ డీన్ డాక్టర్ నీతా కుందూర్ మాట్లాడుతూ, ఐఐటీ హైదరాబాద్లో జరుగుతున్న పరిశోధనలను వైద్య విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా మెడికల్ డివైసెస్, క్లినికల్ నమూనాలు, బయోకెమికల్ ప్రక్రియల అభివృద్ధిలో వారి వైద్య అనుభవాన్ని వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని భవిష్యత్తులోనూ కొనసాగిస్తూ వైద్య విద్యార్థులకు ఏఐపై ప్రాథమిక పరిజ్ఞానాన్ని అందించడంతో పాటు, వ్యాధి నిర్ధారణ, ఔషధాల అభివృద్ధి, జీవశాస్త్ర పరిశోధన, రోగుల సంరక్షణ రంగాల్లో సంయుక్త పరిశోధనలను ప్రోత్సహించాలని రెండు సంస్థలు భావిస్తున్నాయి. వైద్య నిపుణుల క్లినికల్ అనుభవాన్ని, ఐఐటీ హైదరాబాద్ పరిశోధకుల సాంకేతిక నైపుణ్యాన్ని సమన్వయం చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణలో కొత్త ఆవిష్కరణలకు మార్గం సుగమం కానుంది.

# గోపాలపేటలో నూతన 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభోత్సవం



**గోపాలపేట మన మహతి న్యూస్ అక్టోబర్ 21:**

గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించడమే లక్ష్యంగా గోపాలపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ను సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి. కేశవులు, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు.పోతురాజు గోపాల్, ఎంగరిగల్ల బాలచంద్రయ్య, పెద్ద వెంకన్న, దాసరి ఉష, మాబాలరాజు, గంధం నాగరాజు, యాప చెట్టు భాగ్యమ్మ, దేవన్న, ధన్వాడ జ్యోతి, నాగరాజు, బ్యాగ్యారి శాంతయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాలరాజు, ఏ. గోపాలు, మన్యం నాయక్, వల్లెపు మూర్తి, శనగల వెంకటయ్య, చనగల కొండయ్య, నాగరాజు గౌడ్, యాప చెట్టు ఓంకారం, కుమ్మరి నాగన్న, శాంతయ్య, లక్ష్మీనారాయణ, కుమ్మరి శంకర్, బాలపీరు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ కర్రోళ్ళ స్వప్న భాస్కర్ పేర్కొన్నారు

# గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో ఘనంగా గ్రామ బొడ్రాయి వేడుకలు

**గ్రామ బొడ్రాయి వద్ద యాటపోతు, సొరకాయ సమర్పణతో ప్రత్యేక పూజలు**

**హనుమకొండ జిల్లా, అక్టోబర్ 21 న్యూస్**



హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో గ్రామ బొడ్రాయి వద్ద సంప్రదాయబద్ధంగా ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో కలిసి గ్రామ బొడ్రాయి వద్ద పూజలు నిర్వహించి, గ్రామ శ్రేయస్సు, సుఖసంతోషాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్ యాటపోతును కోయగా, భూక్య కమల హరి సింగ్ నాయక్ సొరకాయను కోశారు. గ్రామ సంప్రదాయాలను కొనసాగిస్తూ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లావుడియా పల్లవి రాజు నాయక్, హనుమంతు నాయక్, హరిలాల్ నాయక్, మంజీ నాయక్, కిషన్ నాయక్, తారాచంద్ నాయక్, రాజు చిన్న, సత్తయ్య నాయక్, మూడు రామ్ చందర్ నాయక్, దేవ్ సింగ్ నాయక్, రాజేందర్ బోడ, పులి రాజు, జెట్ మాల్ నాయక్, వెంకన్న నాయక్, కిషన్, శంకర్, శ్రీనివాస్, ప్రతాప్, కళ్యాణ్, రమేష్, ప్రమోద్, లోకేష్, తిరుపతి, ఈశ్వర్, బిక్షపతి, అరుణ్, రవి, అరవింద్, విజయ్, మురళి, రవి నాథ్, వెంకట్, కిరణ్, కిషోర్, యాకూబ్, ప్రసాద్, వినోద్, సైదులు, సుమన్, మోహన్ నాయక్, వెంకటేష్, రాజేందర్, రవీందర్, సునీల్, శ్రీను, సుశాంత్, పవన్ కుమార్, రంగన్న, మున్నా తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు కళ్యాణి ఎంపిక.

**విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది.........**

**మన మహతి. న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.**



తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఆదేశాల మేరకు ,నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 10న మక్తల్ ఎల్లమ్మ కుంట కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించిన , ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ 5 కి.మీ రోడ్డు స్పీడ్ సైకిల్ పోటీలలో 5 జిల్లాల నుండి 126 మంది బాల బాలికలు పాల్గొన్న పోటీలలో మహబూబ్నగర్ జిల్లా మొమ్మదాబాద్ మండల కేంద్రం గాంధీ చౌకు చెందిన కూలి పని చేసే అతి పేద కుటుంబానికి చెందిన రుక్కంపల్లివెంకటయ్య సంజమ్మ రెండవ కూతురు రుక్కంపల్లి కళ్యాణి క్రీడా ప్రతిభను చాటి, ప్రథమ స్థానం పొంది బి.గోపాలం ద్వారా మెడల్, మెరిట్ సర్టిఫికెట్ పొంది,రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 19 సంవత్సరాల లోపు సైకిల్ పోటీలకు ఎంపికై నట్లు ఈ నెల 21న బి.గోపాలం ద్వారా సమాచారం అందినట్లు తల్లి రుక్కంపల్లి సంజమ్మ తెలిపారు. రాష్ట్రస్తాయి స్కూల్ గేమ్స్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన ఆర్. కళ్యాణి ప్రస్తుతము షాద్నగర్ గురుకుల మహిళా కళాశాలలో ప్రథమ సంవత్సరము చదువుచున్నది. కళ్యాణి తండ్రి వెంకటయ్య పిల్లలు చిన్నగా ఉన్నప్పుడే భార్యను వదిలి వెళ్ళినాడు ,తల్లి సంజమ్మ కూలి పని చేసి ముగ్గురు బిడ్డలను చదివిస్తున్నది. కళ్యాణిఈ నెల చివరి వారంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైకిల్ పోటీలలో పాల్గొంటుందని అక్క రుక్కంపల్లి సోని తెలిపారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన ఆర్ .కళ్యాణిని, మహబూబ్నగర్ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ వేణుగోపాల్, మండల అధ్యక్షులు, సర్పంచ్ గ్రామ ప్రజలు అభినందించారు.

# విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఐపీఎస్





**పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘనంగా నివాళులు - అమరుల త్యాగాలు, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట.**

జిల్లా విధి నిర్వహణలో, దేశ అంతర్గత భద్రతతో పాటు ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఐపీఎస్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా బుధవారం నారాయణపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఐ పి ఎస్ , అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్యతో పాటు పోలీసు అధికారులు, అమరుల కుటుంబ సభ్యులు అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ప్రజల రక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణతో పాటు శాంతిభద్రతల నిర్వహణలోపోలీసు వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించి పరిస్థితులను అదుపులోకి తీసుకురావడంలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని పేర్కొన్నారు.

ప్రపంచమంతా నిద్రిస్తున్న వేళ పోలీసులు మేల్కొని ప్రజల భద్రత కోసం నిరంతరం కాపలా కాస్తారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాల్సిన పండుగలు, ప్రత్యేక సందర్భాలను సైతం త్యజించి ప్రజల రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తారని చెప్పారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి వీరమరణం పొందిన పోలీసుల త్యాగాలను స్మరించుకోవడం, వారికి గౌరవం చూపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

1959 అక్టోబర్ 21న లడఖ్ ప్రాంతంలో దేశ సరిహద్దుల రక్షణ విధుల్లో ఉన్న సీఆర్పీఎఫ్ జవాన్లు చైనా సైనికులతో పోరాడుతూ ప్రాణాలర్పించిన ఘటనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు యోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, వారి సేవలను భావితరాలకు తెలియజేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

# వరుస చోరీ కేసులను ఛేదించిన నారాయణపేట జిల్లా పోలీసులు

**ఐదు చోరీ కేసుల్లో ఇద్దరు నిందితుల అరెస్ట్**



**సుమారు 4 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**

మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మరికల్, ఆత్మకూర్, మక్తల్, దేవరకద్ర పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసుల ఛేదన జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మరికల్ పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

విజయవంతంగా కేసులను ఛేదించిన పోలీసు బృందాన్ని డీఎస్పీ అభినందించారు.

నేరాల నియంత్రణే లక్ష్యం ప్రజల భద్రతే ధ్యేయం

# హేమాద్రి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారి శోభాయాత్ర వైభవం

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తిభావం వెల్లివిరిసిన వేళ.. అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర అక్టోబర్ 21**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర మండలం రాంపల్లి దాయరలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం ఉదయం అమ్మవారి శోభాయాత్రను ఆలయ నిర్వాహకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి భక్తిపూర్వకంగా మొక్కులు సమర్పించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.
శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఉత్సాహంగా తరలివచ్చారు. భక్తి పారవశ్యంతో సాగిన శోభాయాత్రలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు తమ కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ప్రార్థించారు. అమ్మవారి దివ్యదర్శనం భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

ఉదయం నుంచే ఆలయంలో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శోభాయాత్ర సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుంటూ భక్తిప్రపత్తులను చాటుకున్నారు. శరన్నవరాత్రుల విశిష్టతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొనగా, అమ్మవారి నామస్మరణతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

### భక్తులకు కుంకుమ, గాజుల ప్రసాదం

శోభాయాత్రకు హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు అమ్మవారి కుంకుమ, గాజులను ప్రసాదంగా అందజేశారు. మహిళా భక్తులు కుంకుమ, గాజులను స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని పూజించడం, కుంకుమార్చనలు నిర్వహించడం, అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించడం భక్తుల్లో విశేషమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి. భక్తులంతా అమ్మవారి కృప తమ కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షించారు.

### చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు

హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించడం, పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా కొనసాగించడం, ఉత్సవాల్లో భక్తులు భాగస్వాములు అయ్యేలా ఏర్పాట్లు చేయడంపై ఆలయ నిర్వాహకులు దృష్టి సారించారు. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఆశీస్సులు పొందుతూ ఉత్సవాలను భక్తిపూర్వకంగా జరుపుకున్నారు.

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఆలయ పరిసరాలు

శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. హేమాద్రి దేవస్థానంలో నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర భక్తులలో ఐక్యతను, భక్తిభావాన్ని చాటిచెప్పింది. అమ్మవారి దివ్యనామస్మరణల మధ్య సాగిన ఈ కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.
రాంపల్లి దాయరలోని హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహించిన అమ్మవారి శోభాయాత్ర భక్తుల విశేష స్పందన మధ్య ఘనంగా ముగిసింది. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటుండగా, ఆలయంలో నెలకొన్న భక్తి వాతావరణం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలిచింది.

# బీపీ, షుగర్ ఉన్న కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి.

## వైద్యులు సూచించిన మందులు క్రమం తప్పకుండా తీసుకునేలా చూడాలి

**సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలోఅంబరాన్నంటిన దసరా వేడుకలు.**

**సంగారెడ్డి, అక్టోబర్ 21,మన మహతి న్యూస్ :**





బీపీ, షుగర్‌తో బాధపడుతున్న కుటుంబ సభ్యులు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకునేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రజలకు సూచించారు. ప్రతిరోజూ దేవుడిని మొక్కే ముందు మందులు వేసుకోవడం అలవాటు చేసుకోవాలని, ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల ఆరోగ్యం పట్ల పిల్లలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.
సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకల్లో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కుటుంబ బంధాలు, పెద్దల ఆరోగ్య పరిరక్షణ ప్రాధాన్యాన్ని వివరించారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు తీసుకోవాలని, కుటుంబ సభ్యులు వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతిన్న తర్వాత ఎంత ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం ఉండకపోవచ్చని పేర్కొన్నారు.

### సంగారెడ్డి ప్రజలతో విడదీయలేని అనుబంధం

సంగారెడ్డి ప్రజలే తనను ఈ స్థాయికి తీసుకొచ్చారని జగ్గారెడ్డి అన్నారు. సుమారు 40 ఏళ్ల క్రితం ఇదే మైదానంలో స్నేహితులతో కలిసి దసరా వేడుకల్లో పాల్గొన్న రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచి నేటి వరకు పట్టణ ప్రజలతో తన అనుబంధం కొనసాగుతోందని తెలిపారు. ప్రతి ఏటా ప్రజలతో కలిసి పండుగలు జరుపుకోవడానికి తాను ఖర్చు చేస్తున్నానని చెప్పారు.దసరా వేదికను ఎప్పుడూ రాజకీయాల కోసం ఉపయోగించుకోలేదని, ఓట్లు అడగకుండా తన మనసులోని మాటలను ప్రజలతో పంచుకుంటానని పేర్కొన్నారు. తన దృష్టిలో కుటుంబం అంటే భార్య, పిల్లలకే పరిమితం కాదని, సంగారెడ్డి ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని అన్నారు.

### వైభవంగా దసరా ఉత్సవాలు

సంగారెడ్డి పట్టణంలో దసరా సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పట్టణంలోని రామమందిరంలో ప్రత్యేక భజన కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భజన మండలి సభ్యులు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి భజనలో పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా శావను రామమందిరం నుంచి అంబేద్కర్ స్టేడియం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు.స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేశ్వరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు జమ్మిపూజ నిర్వహించారు. అనంతరం జరిగిన రావణ దహనం ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు రావణ దహనాన్ని తిలకించారు. బాణసంచా వెలుగులు, డ్రోన్ల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రముఖ సినీ నేపథ్య గాయకులతో నిర్వహించిన సంగీత విభావరి ఆహూతులను అలరించింది.పండుగలు కేవలం ఆటపాటలు, వినోదానికే పరిమితం కాకుండా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలను పెంపొందించే సందర్భాలని జగ్గారెడ్డి తన ప్రసంగం ద్వారా వివరించారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబ పెద్దల సంరక్షణ ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తూ ఆయన చేసిన సూచనలు వేడుకల్లో ప్రత్యేకంగా నిలిచాయి.

# గీతంలో సినీవారం 2026 ప్రారంభంసృజనాత్మకత, సినిమానిర్మాణనైపుణ్యాలను పెంపొందించుకుంటున్న విద్యార్థులు.



**సంగారెడ్డి,అక్టోబర్ 21,మన మహతి న్యూస్ :**

ఎల్లప్పుడూ రొటీన్ చదువులతో విసిగిపోకుండా, కాస్తంత వైవిధ్యాన్ని చాటేలా సినీవారం 2026 కార్యక్రమానికి హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. మీసేవ సహకారంతో, గీతం విద్యార్థి విభాగం జి-స్టూడియో ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించింది. విద్యార్థుల సృజనాత్మకతను, సినిమా నిర్మాణ నైపుణ్యాలను పెంపొందించేందుకు రూపొందించిన కార్యశాలలు, సినిమా ప్రదర్శనలు, ఫోటోగ్రఫీ ప్రదర్శనలు, ఆటలు, ముఖాముఖి వంటి ఆసక్తికరమైన కార్యక్రమాలతో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు.
ఈ ఉత్సవం సినీ పరిశ్రమ నిపుణులను, ఔత్సాహిక చిత్ర నిర్మాతలను ఒకచోట చేర్చి, సినిమాలోని వివిధ అంశాలపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది. విద్యార్థుల ఎంట్రీలను మూల్యాంకనం చేయడానికి ఫ్యూజిఫిల్మ్‌ఎక్స్ ఇండియా సౌహార్ద రాయబారి బాబ్జ్ చౌదరి ఫోటోగ్రఫీ ప్రదర్శనను సందర్శించగా, డైరెక్టర్ నిఖిల్ నాదెళ్ల ఒక కార్యశాలను నిర్వహించారు. ఈ వేడుకలకు వినోదాన్ని, ఉత్సాహాన్ని జోడిస్తూ, స్టార్ స్విచ్, బ్రెయిన్ ఇన్ ఎ కప్, ఫిస్ట్ అండ్ ఫింగర్స్, కప్ ఇట్, పోలరాయిడ్ ఫోటో బూత్ వంటి ఉత్సాహభరితమైన గేమ్ స్టాల్స్ కూడా ఈ కార్యక్రమంలో ఉన్నాయి.
రెండవ రోజు (గురువారం) స్టోరీబోర్డింగ్ పోటీ, డాక్యుమెంటరీ ఫోటోగ్రాఫర్ కిషోర్ కృష్ణమూర్తి నిర్వహించే 'మీ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని డాక్యుమెంట్ చేయడం' అనే కార్యక్రమం, సంగీత స్వరకర్త తమన్ తో ముఖాముఖి ఉంటాయి. వర్ధమాన చిత్ర నిర్మాతల కథ చెప్పే ప్రతిభను, సృజనాత్మక దృష్టిని చాటిచెప్పే షార్ట్ ఫిల్మ్ పోటీకి చిత్ర నిర్మాత కృష్ణ చైతన్య అతిథిగా హాజరవుతారు.



విద్యార్థులు ఈ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ, పరిశ్రమ నిపుణులతో సంభాషిస్తూ, తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారు. వారు ఈ విభిన్నమైన అభ్యాస అవకాశాలను ప్రశంసించడమే గాక, ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.
సినీవారం 2026 ద్వారా, గీతం హైదరాబాదు విద్యార్థులకు సినిమాను అన్వేషించడానికి, ఆలోచనలను పంచుకోవడానికి, వారి సృజనాత్మక, సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన వేదికను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# తిరువూరు పోలీస్ స్టేషన్‌లో ఘనంగా దసరా ఆయుధ పూజ




**మన మహతి న్యూస్ : తిరువూరు అక్టోబర్.22**

ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు పోలీస్ స్టేషన్ నందు
విజయదశమి సందర్భంగా మంగళవారం తిరువూరు పోలీస్ స్టేషన్‌లో దసరా ఆయుధ పూజను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.గురు ప్రకాష్,సబ్ ఇన్‌స్పెక్టర్ వి.ఎస్. శాతకర్ణి,మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్ టి.గౌరేశ్వరి,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ శాఖలో విధులు నిర్వహించే ఆయుధాలు,వాహనాలు మరియు ఇతర పరికరాలకు పూజలు నిర్వహించి,ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు మరియు శాంతిసౌభాగ్యాలను నింపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమం పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండుగ వాతావరణంలో ఆనందోత్సాహాలతో జరిగింది.

# సదాశివపేట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో జమ్మి చెట్టుకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పూజలు.





## దసరా పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు.

**సంగారెడ్డి, అక్టోబర్ 21మన మహతి**

న్యూస్ :సదాశివపేట పట్టణంలోని భ్రమరాంబ ఆలయం వద్ద దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.
విజయదశమి పర్వదినం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో చింత గోపాల్ శంకర్, అశోక్ గౌడ్, గంటా శివయ్య, జనార్ధన్, పృథ్వీరాజ్, దయానంద్, బస్వరాజ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అదనంగా లక్ష ఎకరాలకు సాగునీరు: మంత్రి జూపల్లి కృష్ణారావు

**నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి నీటి విడుదల.. కాలువల పనులు పూర్తయ్యేందుకు మరో మూడు నెలలు**

నార్లాపూర్ నుంచి ఎల్లూరు రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయడంతో మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పరిధిలో అదనంగా లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి రానుందని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. సాగునీటితోపాటు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. నార్లాపూర్, ఎల్లూరు రిజర్వాయర్ల నుంచి 1,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం ద్వారా కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, వనపర్తి నియోజకవర్గాల్లో అదనంగా లక్ష ఎకరాలకు సాగునీటి సదుపాయం కలగనుందని పేర్కొన్నారు.
బీఆర్ఎస్ పాలనలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించారని జూపల్లి విమర్శించారు. ప్రాజెక్టులను పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో నిలిచిపోయిన పనులను తమ ప్రభుత్వం ముందుకు

## ఘనంగా ముగిసిన భద్రకాళీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**●విజయదశమి రోజున 60 వేల మందికి పైగా భక్తుల దర్శనం**
**●భద్రేశ్వర స్వామితో అమ్మవారి కల్యాణం**

వరంగల్ నగరంలోని చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో ఘనంగా ముగిశాయి. విజయదశమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, కలశోద్వాసన, అమ్మవారికి సామ్రాజ్య పట్టాభిషేకం నిర్వహించారు. అనంతరం చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజావరోహణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపారు. విజయదశమి రోజున దాదాపు 60 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు శమీ వృక్షానికి పూజలు నిర్వహించి, జమ్మి ఆకులను పరస్పరం పంచుకున్నారు.ప్రముఖుల ప్రత్యేక పూజలు

విజయదశమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖుల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి ఐపీఎస్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, దేవాదాయ శాఖ స్థపతి వల్లినాయగం తదితరులు ఉన్నారు. ఈ రోజు ఉభయదాతలుగా రత్న హోటల్ అధినేతలు పింగిళి సంపత్ రెడ్డి, సునీత దంపతులు వ్యవహరించారు.వైభవంగా భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణం

బుధవారం మధ్యాహ్నం అమ్మవారికి



శతఘటాభిషేకం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 7.30 గంటలకు ఆలయ ప్రాంగణంలోని కల్యాణ మండపంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు భగవత్ప్రసాదంగా అన్నప్రసాదం పంపిణీ చేశారు.కల్యాణ మహోత్సవానికి ఉభయదాతలుగా మంచాల శ్రీకాంత్--కవిత దంపతులు, మంచాల నవీన్--స్వప్న దంపతులు, యాదా కిషన్--శోభ దంపతులు, రేగూరి ఆంజనేయులు--సరళ



దంపతులు వ్యవహరించారు.భక్తులకు సేవలందించిన భక్తసేవా సమితి

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో పది రోజులపాటు శ్రీ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో శ్రీ భద్రకాళీ భక్తసేవా సమితి నిర్వహించిన ప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి.ఉత్సవాల విజయవంతానికి సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులకు ఆలయ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది.ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు కమటం వేణుగోపాల్, కల్లూరి పవన్ కుమార్, కటకం రాములు, కారెంగుల సురేష్ బాబు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, చిదర అంజనీదేవి, మాడిశెట్టి సతీష్, పేరాల శ్రీనివాసరావు, రమేష్ చంద్ భంగ్, చింతలపణి వాసవి రెడ్డి, మోతుకూరి మయూరి, ఎక్స్ అఫీషియో సభ్యుడు పార్నంది నర్సింహమూర్తి, కార్యనిర్వహణాధికారి రామల సునీత తదితరులు ఉత్సవాలకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ వివరాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత వెల్లడించారు.

## వేయి స్తంభాల ఆలయంలో వైభవంగా త్రిశూల స్నానార్చన

**●రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చిన రుద్రేశ్వరి అమ్మవారు**

విజయదశమి దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో మంగళవారం త్రిశూల స్నానార్చన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఆశ్వయుజ శుద్ధ దశమి సందర్భంగా ఆలయంలో ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం విజయదశమి కృత్యాలు, అపరాజిత పూజ, ఆయుధ పూజ, శమీ పూజ, చతుష్షష్టి ఉపచార పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రుద్రేశ్వరి అమ్మవారిని రాజరాజేశ్వరి దేవిగా అలంకరించి నీరాజన మంత్రపుష్పాలు, మహదాశీర్వచనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఉత్సవ సమాప్తి కలశ ఉద్వాసన అనంతరం హంస వాహనంపై అమ్మవారిని మంగళ వాయిద్యాలు, మంగళహారతులు, దుర్గామాత ధ్వజాలతో ఊరేగింపుగా ప్రాచీన కాకతీయుల కోనేరు వద్దకు తీసుకెళ్లారు. మహిళలు, భక్తులు జయజయధ్వానాలు చేస్తూ ఉత్సవంలో పాల్గొన్నారు.



కోనేరు వద్ద వేదమంత్రాల నడుమ జలక్రీడోత్సవం, త్రిశూల స్నానార్చనను వైభవంగా నిర్వహించారు.గంగమ్మ జలాలను భక్తులపై చల్లుతూ అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని అర్చకులు ఆకాంక్షించారు.ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.దసరా పండుగకు విజయదశమి అనే పేరు ప్రసిద్ధి.పూర్వకాలంలో చక్రవర్తులు ఈ రోజును శుభప్రదమైన ఘడియగా భావించి జైత్రయాత్రలు ప్రారంభించడంతోపాటు ఆయుధ పూజలు నిర్వహించేవారు. కొత్త కార్యక్రమాలు, శుభకార్యాలు ప్రారంభించడానికి కూడా విజయదశమిని విశేషమైన రోజుగా



భావిస్తారు.ఆదిపరాశక్తి వివిధ రూపాలైన రాజరాజేశ్వరి, మహాకాళి, గాయత్రి, దుర్గాదేవి, సరస్వతీ దేవి రూపాల్లో అమ్మవారిని ఆరాధించడం ఈ పండుగ ప్రత్యేకత.సాయంత్రం వేలాది మంది భక్తులకు చిత్రాన్న ప్రసాదాన్ని పంపిణీ చేయడంతోపాటు జమ్మి వృక్ష పత్రాలను అందజేశారు.ఈ త్రిశూల స్నానార్చన కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, దేవన విష్ణువర్ధన్ రెడ్డి, ఉత్సవ సమితి సభ్యులు పల్లం రమేష్, కోన శ్రీకర్, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ శర్మ, దత్త కుమార్ శర్మ, ప్రణవ్ తదితరులు పాల్గొని వైదిక కార్యక్రమాలను నిర్వహించారు.

## ఎల్‌నినో ముప్పు నేపథ్యంలో నీటి విద్యుత్ పొదుపుపై అవగాహన

**నీటి వృథాను అరికట్టాలి విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి: దేవత్‌పల్లి సర్పంచ్ ముదిగొండ ఏసు**

ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని దేవత్ పల్లి గ్రామంలో నీటి విద్యుత్ పొదుపుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు గ్రామపంచాయతీ చర్యలు చేపట్టనుంది నీటి వృథాను అరికట్టడంతో పాటు అందుబాటులో ఉన్న నీటిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించనుంది. భవిష్యత్తులో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గ్రామపంచాయతీ పేర్కొంది.ముఖ్యంగా ఓవర్‌హెడ్ ట్యాంకుల నుంచి నీరు వృథాగా బయటకు పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఇంట్లో నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. అదేవిధంగా విద్యుత్ వృథాను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అవసరం లేని సమయంలో విద్యుత్ పరికరాలను ఆపివేయాలని సూచించనున్నారు. గ్రామంలోని వీధి దీపాలను అవసరమైన సమయాల్లోనే వినియోగించేలా చర్యలు



తీసుకోవడంతో పాటు వ్యవసాయ బోరు మోటార్ల వద్ద విద్యుత్ ను అవసరానికి తగిన విధంగా వినియోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా దేవత్ పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ముదిగొండ ఏసు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుని నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం విద్యుత్ అవసరాలను నియంత్రించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు రైతులు ప్రతి కుటుంబం నీటి విద్యుత్ పొదుపు కార్యక్రమాల్లో భాగస్వాములై గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.నీరు విద్యుత్ భవిష్యత్తు తరాలకు ఎంతో అవసరమైన విలువైన వనరులని వాటిని బాధ్యతాయుతంగా వినియోగించినప్పుడే రాబోయే రోజుల్లో ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోగలమని సర్పంచ్ ముదిగొండ ఏసు తెలిపారు. నీటిని కాపాడుకుందాం విద్యుత్‌ను పొదుపు చేద్దాం భవిష్యత్తు తరాలకు విలువైన వనరులను అందిద్దాంఅనే లక్ష్యంతో గ్రామ ప్రజలందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు

## దసరా శుభాకాంక్షలు తెలిపిన సామ మహేందర్

**●సబితా ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో ఆత్మీయ భేటీ**

దసరా పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలను కూడా కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర





ప్రజలతో పాటు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరికీ విజయదశమి శుభాలు కలగాలని కోరుకున్నారు.దసరా పండుగ సందర్భంగా వాహన పూజ అనంతరం పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పట్లోళ్ల కౌశిక్ రెడ్డి, పట్లోళ్ల కళ్యాణ్ రెడ్డిలు ఒకేచోట కలుసుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని సామ మహేందర్ రెడ్డి తెలిపారు. ముగ్గురు అన్నదమ్ముల మధ్య ఉన్న ఆప్యాయత, సోదరభావం ఆత్మీయ వాతావరణాన్ని మరింత పెంచాయని పేర్కొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారే

లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మరియు అవసరమైన వారికి టెస్ట్ నిర్వహించి ఆపరేషన్ అందించే విధంగా లైన్స్ క్లబ్ అశ్వరావుపేట వారు ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమంలో మండలం నుంచి సుమారు 200 మంది వచ్చి కంటి చెకప్ చేయించుకొని మందులు తీసుకొని వెళ్ళినారు.ఇందులో 30 మంది వరకు కంటి ఆపరేషన్ కు సెలెక్ట్ అయినారు.వారిని అశ్వరావుపేట లైన్స్ క్లబ్ వారు వైరా కంటి ఆసుపత్రికి ఈనెల 24వ తారీఖున పంపించి ఆపరేషన్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం స్థానిక టీవీఎస్ షోరూం మరియు ఆదిత్య చిన్న పిల్లల ఆసుపత్రి సహకారంతో కాంటాక్ట్ చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని లైన్స్ క్లబ్ కార్యక్రమాలను మరియు భవిష్యత్తులో కావలసినటువంటి వసతులు మరియు భావనానికి కావాల్సిన కేటాయిస్తానని హామీ ఇచ్చినారు. సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ. కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, సెక్రటరీ బలమూరి



సూర్యారావు, ట్రెజరర్ జూపల్లి బ్రహ్మారావు, యూఎస్ ప్రకాష్ రావు, మరియు సీనియర్ లయన్స్ కోటగిరి మోహన్ రావు, కొఠారి చలపతిరావు, కంచర్ల రామారావు,చీమకుర్తి వెంకటేశ్వరరావు, చీమకుర్తి చక్రం, సుబ్బారావు, చంటిబాబు, పెన్నాడ శ్రీనివాసరావు, కంచర్ల భాస్కరరావు, సమయమంతుల మహేశ్వర రావు,మరియు లయన్ కంటి వైద్యులు వైరా కాప మురళీకృష్ణ, డాక్టర్ రవి చంద్ర, మరియు వారి సిబ్బంది వైద్య బృందం వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు.

## మౌలాలిలో ఘనంగా జమ్మిచెట్టు పూజ, రావణ దహనం



మల్కాజిగిరి-మౌలాలి: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మౌలాలిలోని భారత మాతా భజన్ మందిర్ ఆధ్వర్యంలో జమ్మిచెట్టు పూజ, రావణ దహనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. అనంతరం చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా రావణ దహనం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోతుల ఉమామహేశ్వరి, పోతుల వినోద్ యాదవ్, వెంకటేశ్వరరావు, సుంకు శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ మంద భాస్కర్ చందు తదితరులు హాజరయ్యారు. యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్కాజిగిరి అజయ్, మౌలాలి మైనారిటీ ప్రెసిడెంట్ షకిల్ నాయుడు, అనిత, పద్మావతి, కాసింబి తదితరులు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, జమ్మిచెట్టు పూజ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావంతో మెలగాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

భారత మాతా భజన్ మందిర్ అధ్యక్షుడు బెజ్జంకి గురు, ఉపాధ్యక్షుడు మధు శివ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులు ప్రేమ్ సాయి, సతీష్, శ్రీకాంత్, వెంకటేష్, వేణు, శివ, ధనరాజ్, కుమార్, ప్రేమ్, సూరి, క్రాంతి, దాసి, నవీన్, లడ్డు, చరణ్, గౌరీ, దశరథ్, సత్యయ్య, సతీష్ బాబు, శేఖర్ తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో కమిటీ సభ్యులతో పాటు స్థానిక ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, హిందూ--ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మతసామరస్యం, సోదరభావం, ఐక్యతను చాటారు.

## ఉప్పలమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు



ఉత్సవాల్లో పాల్గొన్న మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి

జవహర్ నగర్: ఉప్పలమ్మ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల కావ్య, సంగీత రాజశేఖర్, కొండల్ ముదిరాజ్, రెడ్డి శెట్టి మహేష్, బండి నవీన్ గౌడ్‌తో పాటు



అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరీష్ రెడ్డి, డి. మధు, హరిబాబు గౌడ్, టీ. యాదగిరి గౌడ్, పుట్ట కన్నా రెడ్డి, బి. సురేష్, గణేష్, ఏ. అనిల్, సతీష్ గౌడ్, పి. అనిల్, జమాల్పూర్ శివ, టీ. అనిల్, ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఆర్. ప్రవీణ్ గౌడ్, జి. ప్రవీణ్ గౌడ్, కె. పవన్ గౌడ్, అజయ్ రెడ్డి, డి. అభిషేక్, ఆర్. నవీన్ గౌడ్, డి. మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేటలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

**●త్వరలో జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి విజయమే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు.**

అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో శ్రీశ్రీ కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రచార ప్రణాళిక పట్టభద్రులను కలవడం పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశానికి ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు కార్యకర్త



అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ విధానాలను అభ్యర్థి గెలుపు ఆవశ్యకతను వివరించాలని తెలిపారు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ శ్రేణులన్నీ ఒకే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారుపార్టీలో ఎలాంటి వర్గ విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వ్యక్తిగత అభిప్రాయాలను పక్కనపెట్టి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు సూచించారు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు కార్యకర్తల మధ్య సమన్వయం వంటి అంశాలపై దిశానిర్దేశం చేశారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేసి పార్టీ విజయానికి తోడ్పడాలనిపిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట,జిల్లా నాయకులు, సర్పంచులు ఉప సర్పంచ్లు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల పార్టీ బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి: TGSPDCL సీఎండీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్

**హైదరాబాద్ అక్టోబర్ 21 జన**

భూగర్భ జలాల సంరక్షణ, విద్యుత్ పొదుపునకు తక్కువ నీటితో సాగు చేసే పంటలు దోహదం

రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ౧+ూౌణజూ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ (జవీణ) శ్రీ జితేశ్ వి. పాటిల్, ఐఏఎస్ సూచించారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవడంతో పాటు నీటి వనరులను సంరక్షించేందుకు తక్కువ నీటితో సాగు చేయగల వాణిజ్య పంటలను ప్రోత్సహించాలని ఆయన పేర్కొన్నారు.

రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి, చినరావులపల్లి, బట్టుగూడెం గ్రామాలతో పాటు వలిగొండ మండలం మందాపురం గ్రామంలో సీఎండీ పర్యటించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విధానాలు, నీటి లభ్యత, వ్యవసాయ విద్యుత్ అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు.

ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగు

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే ప్రతికూల వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల లభ్యతలో మార్పులను దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగాన్ని తగ్గించే పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎండీ రైతులకు సూచించారు. అధిక నీటి అవసరం ఉండే సంప్రదాయ వరి సాగుకు ప్రత్యామ్నాయంగా మునగ వంటి వాణిజ్య పంటలు, వివిధ రకాల కూరగాయలు, చిరుధాన్యాలు వంటి పంటలను స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సాగు చేసే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు.

సంప్రదాయ వరి సాగుకు అయ్యే పెట్టుబడి, నిర్వహణ ఖర్చులు, నీరు, విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.



సేంద్రియ పద్ధతుల్లో కూరగాయల సాగు ద్వారా లభించే ప్రయోజనాలను కూడా రైతులకు వివరించారు. నీటి లభ్యత, సాగు ఖర్చులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యాన్ని అనుసరించడం ద్వారా తక్కువ వనరులతో మెరుగైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

పాడి పరిశ్రమ, అనుబంధ రంగాలతో అదనపు ఆదాయం

వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, మేకల పెంపకం వంటి అనుబంధ రంగాలపై కూడా రైతులు దృష్టి సారించాలని సీఎండీ సూచించారు. పాల ఉత్పత్తిని పెంపొందించడం, పశుపోషణ వంటి కార్యకలాపాలను వ్యవసాయంతో అనుసంధానించుకోవడం ద్వారా రైతు కుటుంబాలకు అదనపు ఆదాయ మార్గాలు ఏర్పడతాయని వివరించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని ఆర్థికంగా స్థిరమైన జీవనోపాధిగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు.

నీటి సంరక్షణతో పాటు విద్యుత్ పొదుపు

వ్యవసాయ బోర్ల ద్వారా భూగర్భ జలాలను తోడేందుకు విద్యుత్ అవసరమవుతున్న నేపథ్యంలో, నీటి వినియోగాన్ని తగ్గించే పంటల సాగు భూగర్భ జలాల సంరక్షణకు, వ్యవసాయ విద్యుత్ పొదుపునకు దోహదపడుతుందని సీఎండీ వివరించారు. నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంచుకోవడం ద్వారా నీరు, విద్యుత్ వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చని తెలిపారు.

సంబంధిత వ్యవసాయ, ఉద్యానవన శాఖల సమన్వయంతో ప్రత్యామ్నాయ పంటల సాగు, సేంద్రియ కూరగాయల ఉత్పత్తి, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులు, నీటి వనరులు, సాగు ఖర్చులు, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకునేలా మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు.

వ్యవసాయ విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

రైతులకు నాణ్యమైన, విశ్వసనీయమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సీఎండీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ ఫీడర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ మౌలిక సదుపాయాలను పరిశీలించి, సరఫరాలో అంతరాయాలకు కారణమయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.

అవసరమైన విద్యుత్ వ్యవస్థ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ రైతుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. వ్యవసాయ సీజన్లకు ముందుగానే నిర్వహణ పనులు పూర్తి చేసి, రైతులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఉన్నతాధికారులు, రైతులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో ౧+ూౌణజూ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎన్. నరసింహులు, చీఫ్ ఇంజనీర్ (రూరల్ జోన్) యు. బాలస్వామి, యాదాద్రి సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కె. సురేశ్ కుమార్, భువనగిరి డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎస్. వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ (వీ=) బి. విజయభాస్కర రెడ్డి, బీబీనగర్

# అమరుల త్యాగాలతోనే రాష్ట్రంలో శాంతిభద్రతలు

**పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం**
**కొత్త నేరాలను ఎదుర్కొనేందుకు నైపుణ్యాలు పెంచుకోవాలి**
**నిజాయతీగా సేవ చేయడమే అమరులకు నిజమైన నివాళి: డీజీపీ**

**హైదరాబాద్ అక్టోబర్ 21**

ప్రజల భద్రత కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని డిజిపి సి.వి. ఆనంద్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తీవ్రవాదం, నక్సలిజం, మావోయిజం, ఇతర అసాంఘిక శక్తులను ఎదుర్కొనే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తెలంగాణ ఉద్యమాల గడ్డ అని, నక్సలైట్ల హింసను ఎదుర్కొనే క్రమంలో వందలాది మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. వారి ధైర్యసాహసాల ఫలితంగానే రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగుపడి అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో జాతీయ జెండాను ఎగురవేయడం పోలీసుల పట్టుదలకు నిదర్శనమన్నారు. 1997లో తాను నిజామాబాద్ ఎస్పీగా పనిచేసిన సమయంలో 126 మంది పోలీసులు అమరులైన ఘటనను గుర్తుచేస్తూ, మందుపాతరలు,




కాల్పులు, పోలీసు సిబ్బందిపై దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ ఏడాది దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన 154 మంది పోలీసుల్లో తెలంగాణకు చెందిన ఏఎస్ఐ దేవ్‌సింగ్, కానిస్టేబుళ్లు ఎంపల్లి ప్రమోద్‌కుమార్, శీలం కరుణాకర్ ప్రాణ త్యాగం చేశారన్నారు.

పోలీసు కుటుంబాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, అమరవీరుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. పండుగలు, సెలవు రోజుల్లోనూ ప్రజల భద్రత కోసం పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ముఖ్యమంత్రి యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్)ను ప్రారంభించారని, ప్రస్తుతం సుమారు 350 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మంచిరేవులలో శాశ్వత క్యాంపస్ ఏప్రిల్ నాటికి పూర్తయితే సుమారు 720 మంది విద్యార్థులకు విద్య అందించే అవకాశం ఉంటుందని, పోలీసు సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు.

మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలు, ఆహార కల్తీ, రోడ్డు ప్రమాదాలు, వ్యవస్థీకృత నేరాలు కొత్త సవాళ్లుగా మారుతున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు సిబ్బంది నిరంతరం నైపుణ్యాలు పెంపొందించుకుని, ఇన్ సర్వీస్ శిక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఆధునిక నేరాల నియంత్రణతోపాటు ప్రాథమిక, విజిబుల్ పోలీసింగ్‌ను కొనసాగించాలని స్పష్టం చేశారు. సైబర్ నేరాల నియంత్రణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈగల్ ఫోర్స్, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి టి-మార్స్, ఆహార కల్తీ నియంత్రణకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం ద్వారా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

తెలంగాణ జనాభాలో కేవలం 0.3 శాతం మందికే పోలీసు యూనిఫాం ధరించి ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని డీజీపీ పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు చట్టప్రకారం, నిజాయతీతో పరిష్కారం చూపాలని, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. చట్టాన్ని సమర్థంగా అమలు చేస్తూ ప్రజలకు

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి: లయన్ కళ్లెం కృష్ణారెడ్డి

ప్రజల ప్రాణ, ఆస్తుల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసుల గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ ఎన్నో త్యాగాలు చేస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పోలీసుల సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.పోలీసుల సేవలను గుర్తించి లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ, ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయ్ కుమార్ అభినందించారు. ప్రజాసేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ,

## తిరువూరు మున్సిపల్ చైర్మన్ గా (బి.ఎస్.పి) బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి

**కె.భ్రమరాంబను అఖండ విజయంతో గెలిపించండి**
**సంపూర్ణ మద్దతుతో కోరిన ప్రజాపక్ష-దళిత సామాజికవేత!**
**(టివికె) ఆంధ్రగ వెట్రి కళగం ఆశయ సాధన కర్త!**
**తమిళ నాడు బైకు యాత్ర రథసారదుడు మెహర్ బాబా!**

**మన మహతి న్యూస్ : తిరువూరు,అక్టోబర్.22**

తిరువూరు మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించి బలపరిచిన నేషనల్ పార్టీ బీఎస్పీ బహుజన్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులకు ధన్యవాదాలు తెలిపిన చైర్మన్ అభ్యర్థి భ్రమరాంబ.

ఈ సందర్భంగా ప్రతిపక్ష ప్రజాపక్ష దళిత సామాజిక వేత మెహర్ బాబా మాట్లాడుతూ

ఆర్థిక బలంతో ఒకరు అధికార బలముతో మరొకరు అధికారం కోసం ఒకరు తహతలాడుతూ ఉన్నారు అధికార ప్రతిపక్షాలుగా ఉండి తిరువూరు మున్సిపాల్ చైర్మన్ స్థానంలో కూర్చొని పట్టణానికి చేసిన అభివృద్ధి సూన్యమని మెహర్ బాబా ఆరోపించారు.







అదేవిధంగా పట్టణ అభివృద్ధి చేస్తామని సమస్యలు తీరుస్తామని చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్న వారు స్వలాభాలు కోసం ఏం చేశారు ప్రజలందరికీ తెలుసు. అదేవిధంగా మున్సిపాల్ చైర్మన్ 8,నెలలు పదవి కోసం నేటి పాలకులు ఆనాడు వైసిపి నాయకులు కలిసి ఆడిన డ్రామా హైదరాబాద్ ను దృష్టిలో ఉంచుకొని.

అదే విధముగా మరల

ఈ మునిసిపాలిటీ ఎలక్షన్ లో అధికార దాహం కోసం ఎదురుచూస్తూ అవకాశం దొరికితే దోచుకోవాలనే దురుద్దేశంతో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓటమి ఆదేశాలను ఉల్లంఘించి నేటి వరకు ఆడిన గ్రామాలను ప్రజలు గమనించి తిరువూరు మున్సిపాలిటీ లో ఉన్న వార్డుల అభివృద్ధి కోసం మునిసిపాలిటీ ఆత్మ గౌరవాలు కాపాడుకోవడం కోసం తాకట్టు దారుల రాజకీయాల నుండి కాపాడు కొన్ని అవసరం ఎంతైనా ఉందని అందుకు కావలసింది మునిసిపాలిటీని రక్షించుకునే కాపాడుకునే ఒక మంచి చైర్మన్ అని మీరందరూ ఆశీర్వదించి గెలిపిస్తే తిరువూరు మున్సిపాలిటీని మీరందరూ ఊహించని విధముగా అభివృద్ధి పదములోకి నడిపిస్తామని మెహర్ బాబా తెలిపారు అదే విధముగా రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన అభ్యర్థి భ్రమరాంబ ఎన్నికల గుర్తు ఏనుగు అని బ్యాలెట్లో మొట్టమొదటి గుర్తు ఏనుగు గుర్తు ఉంటుందని అందరూ మీ అమూల్యమైన ఓటును ఏనుగు గుర్తుపై మొట్టమొదటి వరుసలో ఉన్న ఏనుగు గుర్తుపై ఓటు వేసి అఖండ విజయంతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజాపక్ష దళిత సామాజికవేత ఆంధ్రగ వెట్రి కళగం ఆశయ సాధనకర్త తమిళనాడు బైకు రథసారదుడు మెహర్ బాబా కోరారు.

## గ్రామ పెద్దలు, ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో ఐకమత్యాన్ని, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని చాటిచెప్పాయి.

**గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో దుర్గామాతకు ప్రత్యేక పూజ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్**

**హనుమకొండ జిల్లా, అక్టోబర్ 21 న్యూస్**

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీలో దుర్గామాత పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో అయ్యగారు తో నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ తన కుటుంబ సభ్యులతో కలిసి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.ఈ పూజా కార్యక్రమంలో లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, సెహ్వాగ్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ జిల్లా యూత్ అధ్యక్షులు మరియు దుర్గ మాత కమిటీ అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తి వాతావరణంలో కొనసాగింది. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.





## ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు

**సంగారెడ్డి, అక్టోబర్ 21,మన మహతి న్యూస్ :**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కలిసి దసరా శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జమ్మి ఆకులు అందజేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా మమేకమై వారి శుభాకాంక్షలను స్వీకరించారు. తెలంగాణ సంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగిన జమ్మి ఆకుల మార్పిడి, పెద్దల ఆశీస్సులు తీసుకోవడం వంటి ఆచారాలతో నాయకులు, కార్యకర్తలు విజయదశమి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు.పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.












# పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయం,

**●శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం**

**●జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





సమాజంలో శాంతి, సామరస్యం నెలకొల్పడంతో పాటు ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలకు కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ, అవసరమైన సందర్భాలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని, పోలీసుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి బాధ్యత అని తెలిపారు. దేశ సరిహద్దుల పరిరక్షణలో సైన్యం, నావికాదళం, వైమానిక దళం కీలక పాత్ర పోషిస్తుండగా, దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను పోలీసులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. సమాజంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, ప్రజలకు రక్షణ కల్పించడం, శాంతి భద్రతలను కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యతలని తెలిపారు. రాష్ట్రంలో, దేశంలో శాంతి సామరస్యాలు నెలకొన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, పోలీసు శాఖ నిరంతర కృషి, అంకితభావం వల్ల ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. పోలీసు విధులు సవాళ్లతో కూడుకున్నవని, ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రజలు తమ బాధ్యతను గుర్తించి చట్టాలను, నిబంధనలను పాటించాలని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. సామాజిక బాధ్యత, పౌర స్పృహతో నిబంధనలు పాటించడం ద్వారా సమాజంలో సమస్యలను తగ్గించి, మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. పోలీసు శాఖకు ప్రజలు సహకరించడం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని, తద్వారా అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,(ఐపీఎస్), మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న భారత సరిహద్దు గస్తీ విధులలో ఉన్న సిఆర్‌పిఎఫ్ బృందంపై శత్రు బలగాలు ఆకస్మిక దాడి చేయగా, మన జవాన్లు వీరోచితంగా పోరాడి వీరమరణం పొందారని, ఆ చారిత్రక ఘటన స్ఫూర్తితోనే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఈ రోజున పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని అమరవీరుల స్మారకంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఉన్నత ఆశయం కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అంకితభావంతో పని చేస్తారని, ప్రజల శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతీ పోలీస్, సైనిక జవాను త్యాగం వెలకట్టలేనిదని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం, ప్రజల ప్రాణ, ఆస్తులకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. విధులలో ఉండే సిబ్బంది అంతా పూర్తి మనస్ఫూర్తిగా, అంకితభావంతో పని చేస్తూ పోలీస్ వ్యవస్థ గౌరవాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ స్థానానికి తొలి నామినేషన్ దాఖలు

కారంపూడి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి బుధవారం మొదలైంది. మండల పరిషత్ కార్యాలయంలో (ఎంపీటీసీ) స్థానానికి బుధవారం సాయంత్రం తొలి నామినేషన్ దాఖలైంది. కారంపూడి మండలంలోని చిన్న కోదమగుండ్ల గ్రామంలో యాదవ్ సామాజిక వర్గానికి చెందిన గురుమెల్ల సౌజన్య(27), భర్త సాంబశివరావు చిన్నగార్లపాడు ఎంపీటీసీ గా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు రిటర్నింగ్ అధికారి కే. వి.ఎన్ ఉపేంద్ర కుమార్ కి మొదటి నామినేషన్ పత్రాలను సమర్పించారు. కారంపూడి మండలం లో మొదటిరోజు ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్ లు దాఖలయ్యాయి. ఈ సందర్భంగా సీఐ భాస్కరరావు, ఎస్ఐ వాసు పర్యవేక్షణలో భారీగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.



# ప్రశాంత ఎన్నికలకు సహకరించండి - ద్వారకా తిరుమల ఎస్ఐ సుధీర్

ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ద్వారకా తిరుమల పోలీసులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమల ఎస్ఐ టి. సుధీర్ మాట్లాడుతూ.. ప్రశాంతమైన ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగవద్దని, బెదిరింపులకు భయపడవద్దని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలకు దిగితే క్రిమినల్ కేసులు నమోదవుతాయని, నేరం రుజువైతే జరిమానా లేదా జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎన్నికలు వస్తాయి పోతాయి కానీ ఒక్క క్షణం ఆవేశంలో చేసిన తప్పు ఏళ్ల తరబడి వెంటాడుతుందని, ప్రతి ఎన్నికల సమయంలో బైండోవర్ కు హాజరు కావాల్సి వస్తుందని తెలిపారు. గొడవ పడేవాడు గొప్పవాడు కాదని, గొడవను ఆపేవాడే నిజమైన గొప్పవాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.



# సీఎం, మంత్రి చిత్రపటాలతో రావణాసురుని ఫ్లెక్సీ దహనం

**- దహనం చేసిన ఆరుగురుపై కేసు నమోదు**

**-రెచ్చగొట్టే చర్యలు అశాంతి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు**

**--ఏసీపి సదానందం**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలతో కూడిన రావణాసురుని ఫ్లెక్సీ నీ తగలబెట్టిన ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదైన సంఘటన ఇది. మండలంలో సంచలనం సృష్టించిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధర్మసాగర్ పల్లి గ్రామంలో మంగళవారం దసరా వేడుకల సందర్భంగా హనుమాన్ గుడి వద్ద ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు ఏసిపి సదానందం వివరించారు. గ్రామంలో అశాంతిని సృష్టిస్తూ వర్గవైశ్యమ్యాలను రెచ్చగొట్టేలా ప్రజల మనోభావాలు దెబ్బతినేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ఫోటోలతో కూడిన ఫ్లెక్సీని రావణాసురుని రూపంలో కోహెడలోని మణికంఠ ఫ్లెక్సీ ప్రింటర్స్ లో ఎండి ఆరిఫ్ అనే వ్యక్తి సహాయంతో తయారు చేయించి, గ్రామానికి చెందిన పోతరవేని రాకేష్, లోనే హరీష్, మోతుకూరు శ్రీకాంత్, గోండా అజయ్ కుమార్, బండ అభిషేక్, అనే వ్యక్తులు సదర్ ఫ్లెక్సీని నిప్పు పెట్టి దహనం చేశారని తెలిపారు. అంతేకాకుండా ఈ దృశ్యాలను వీడియో తీసి సామాజిక మధ్యమాలలో పోస్ట్ చేసి ప్రజల మధ్య పగలు, విద్వేషాలు పెంచే విధంగా గొడవలు సృష్టించేలా ప్రసారం చేశారని ఏసీపీ సదానందం వివరించారు. గ్రామ సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. గ్రామాల్లో అశాంతిని సృష్టించేలా వర్గ వైశమ్యాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి సదానందం హెచ్చరించారు. ఎసిపి సదానందం వెంట సీఐ శ్రీధర్, ఎస్సై అభిలాష్ ఉన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో 8 నామినేషన్ల స్వీకరణ

మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో బుధవారం 8 నామినేషన్లు దాఖలైనట్లు మొగల్తూరు మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి స్వాతి అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. 9 నామినేషన్ల లో నాలుగు జనసేన నాలుగు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లకు చెందిన అభ్యర్థులు తమ నామినేషన్లను వేయటం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిహెచ్ త్రిశూలపాణి, అబ్దుల్ ఫరూక్ మరియు ఎంపీడీవో కార్యాలయ సూపర్నెంట్ ఎన్ఎస్ ఎన్ శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవోలు మేడిది నవీన్ కిరణ్, నూకల వెంకట సూర్యనారాయణ, మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను నరసాపురం డి.ఎస్.పి మేక సుధాకర్ రావు పరిశీలించారు., నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు, మొగల్తూరు సబ్ ఇన్స్పెక్టర్ జి. వాసు, ఏ.ఎస్.ఐ. కేత నాగేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అమర పోలీసుల సేవలకు లయన్స్ క్లబ్ ఘన నివాళి..

**●కుషాయిగూడ పోలీసులను సన్మానించిన డిస్ట్రిక్ట్ 320 సి ప్రతినిధులు**

**●మల్కాజిగిరి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా**



దేశ రక్షణలో, ప్రజల భద్రతలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమర పోలీసుల సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి జిల్లా గవర్నర్ లయన్ కళ్లెం కృష్ణారెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 సి ఆధ్వర్యంలో కుషాయిగూడ పోలీసుల గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులను, సిబ్బందిని సన్మానించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ కళ్లెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన భారత పోలీసు సిబ్బంది త్యాగాలకు గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. పోలీసుల సేవలను గుర్తించి వారిని గౌరవించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పోలీసుల సంక్షేమం, ప్రజా సేవల పట్ల లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తుందని తెలిపారు.

మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ, ఇన్‌స్పెక్టర్ ఎస్. విజయ్ కుమార్ మాట్లాడుతూ, పోలీసుల సేవలను గుర్తించి సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో లయన్స్ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 320 సి ప్రథమ ఉప గవర్నర్ లయన్ డాక్టర్ సురేష్ కుమార్ మండా, ద్వితీయ ఉప గవర్నర్ లయన్ గుంటుక శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి లయన్ కళ్లెం మోహన్ రెడ్డి, జిల్లా కోశాధికారి లయన్ శ్రీనివాసరావు, చీఫ్ కోఆర్డినేటర్ గుడిగంటల రాములు, ప్రోగ్రాం కమిటీ జిల్లా చైర్‌పర్సన్ లయన్ శేఖర్ మోరే, జోన్ చైర్‌పర్సన్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, పిఎస్టి ఫోరం కోఆర్డినేటర్ లయన్ నాంపల్లి రూపారెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, లయన్ నాంపల్లి సుధాకర్ రెడ్డి, అంజిరెడ్డి, లక్ష్మీమూర్తి, నాగన్న, రాఘవరెడ్డి, దత్తు, పెద్ది నాగరాజు, కృష్ణవేణి, కలకొండ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో భక్తుల పాదయాత్ర

**●సరిపల్లి రోడ్డులో మాలాధారణ భక్తులు మరియు బోణాల భక్తుల భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం.**



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, అయ్యప్ప, భవాని మాల ధారణ స్వాములు, భవానీలు, బోణాలను ధరించిన భక్తుల భారీ ఆధ్యాత్మిక ర్యాలీ ఆధ్యాత్మిక సాగరాన్ని తలపించింది. సరిపల్లి రోడ్డు మొదలుకొని బయ్యనగూడెం జాతీయ ప్రధాన రహదారి మీదుగా నాలుగువేల మందికి పైగా భక్తులు నిర్వహించిన ర్యాలీ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. రింగ్ రోడ్డు గ్రామాలుగా పిలవబడే ఊళ్ళలో పది రోజులు పాటు కనకదుర్గమ్మ ఆలయాలతో పాటుగా దసరా శిబిరాలు గ్రామ దేవతల ఆలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు, వ్రతాలను ఆచరించిన భక్తులు స్వాములు, భవానీలు 11వ రోజున చేపట్టిన ఆధ్యాత్మిక ర్యాలీలో అమ్మవారి శరణు ఘోష, అయ్యప్ప స్వాముల శరణు చేస్తూ వేలాదిమందిగా పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు

దసరా నవరాత్రుల సందర్భంగా స్థానిక డౌన్ మార్కెట్ లో ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహ ఊరేగింపు బుధవారం ఘనంగా నిర్వహించారు. జై దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి చీరలు,నగదు మాలను వేలంపాట నిర్వహించగా రూ.3 లక్షల 17 వేలకు భక్తులు దక్కించుకున్నారు. అనంతరం అమ్మవారి ని గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు జరిపారు.



# అన్నదానంతో ఆధ్యాత్మిక సేవ..

# భవాని నగర్ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక కార్యక్రమం

**●అమ్మవారిని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్**



మల్కాజిగిరి నియోజకవర్గం మీర్జాలగూడ డివిజన్ పరిధిలోని భవాని నగర్‌లో కొలువైన శ్రీశ్రీశ్రీ ఉప్పలమ్మ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

దేవాలయాల్లో నిర్వహించే పూజలు, అన్నదాన కార్యక్రమాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సేవా స్ఫూర్తిని చాటుతాయి. అన్నదానం ద్వారా భక్తులకు ఆహారం అందించడం గొప్ప సేవా కార్యక్రమమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ మధు భవాని, ప్రెసిడెంట్ కె. సత్యనారాయణ, దిలీప్ కుమార్, ఉదారి సత్యనారాయణ యాదవ్, ఎస్. రవి, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.








# 'జైలర్ 2' దర్శకుడితో..?



తనదైన యాక్షన్ సీక్వెన్స్‌తో ప్రేక్షకుల్ని ఉర్రూతలూగిస్తుంటారు బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్. ఈ మధ్య పలు సినిమాల్లో ప్రత్యేక పాత్రలతో అదరగొడుతున్న ఈయన.. ఇటీవలే 'జైలర్ 2' చిత్రంలో కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరిసి ఆకట్టుకున్నారు. ఈ సినిమాని దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించారు. ఇప్పుడీ దర్శకుడితో తన రాబోయే చిత్రం కోసం చేతులు కలిపారట హృతిక్. "జైలర్ 2' విజయంతో నెల్సన్‌తో ఓ పూర్తి స్థాయి చిత్రాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు హృతిక్. భారీ స్థాయిలో రూపొందనున్న ఈ ప్రాజెక్ట్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నిర్మించనుంది. ప్రస్తుతం ఈ విషయంపైనే చిత్రబృందం చర్చలు చేస్తోంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే మరికొన్ని రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ"ని హృతిక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# ఆ విషయంలో ఇప్పటికీ సందేహమే!

ఈ ఏడాది వరుస సినిమాలతో జోరు మీదున్నారు మలయాళ కథానాయిక మమితా బైజు. ప్రస్తుతం అగ్రతారల అవకాశాలు అందుకుంటోన్న ఈమె.. 'బెత్లెహోం కుటుం బ యూనిట్' చిత్రం గురించి ఇటీవలే ఓ కార్యక్రమంలో మాట్లాడారు. "సూపర్ శరణ్య' సినిమా షూటింగ్ అప్పుడే ముగిసింది. ఇంకా ఇది విడుదల కాకముందే... దర్శకుడు గిరీశ్ నాకు 'బెత్లెహోమ్..' కథ చెప్పారు. ఆ పాత్రను నేను చేస్తేనే బాగుంటుందని అన్నారు. ఆయన నాతో ఎందుకలా అన్నారో.. నన్ను నమ్మడానికి ఆయనకు ధైర్యం ఎలా వచ్చిందో నాకు తెలియదు. ఇప్పటికీ ఈ విషయంలో నాకు సందేహంగానే ఉంది. కానీ ప్రధాన కథానాయిక పాత్రను నేను చేయగలనని కూడా నమ్మని సమయంలో.. గిరీశ్ నాపై నమ్మకం ఉంచి 'ప్రేమలు', 'బెత్లెహోమ్ కుటుంబ యూనిట్' చిత్రాల్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు" అని చెప్పుకొచ్చారు మమిత.



## థియేటర్ మొత్తం బుక్ చేసిన సంజు శాంసన్..

# రజనీకాంత్‌పై వీరాభిమానం..!



టీమ్ ఇండియా ఓపెనర్ సంజు శాంసన్ తమిళ సూపర్ స్టార్ రజనీ కాంత్ కు వీరాభిమాని. తాజాగా 'జైలర్2' సినిమా చూసేందుకు ఏకంగా థియేటర్ మొత్తాన్ని బుక్ చేసుకొన్నాడు. ఈ విషయాన్ని స్వయంగా సంజునే వెల్లడించాడు. ఈ చిత్రం రిలీజ్ నాడు చూడలేకపోయానని తెలిపాడు. "నాకు రజనీ సర్ మూవీస్ చూడటం అంటే ఇష్టం. ఆయన తర్వాత ఏ సినిమా చేస్తారని ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తాను. ఈసారి జైలర్2 చిత్రాన్ని చూడటంలో ఒక రోజు ఆలస్యమైంది. ఆయన సినిమాలను తొలిరోజే చూడటానికి వీలైనంత వరకు ప్రయత్నిస్తాను. నిన్న ఢిల్లీలో ఒక ఈవెంట్ కారణంగా చిత్రాన్ని చూడలేకపోయాను. కానీ, అదృష్టవశాత్తూ థియేటర్ మొత్తం బుక్ చేసుకొని నా భార్య, కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి చూసే అవకాశం వచ్చింది. బిగ్‌స్క్రీన్‌పై రజనీ సర్‌ను చూసి చాలా సంబరపడ్డాను. మా జట్టులో తమిళం వచ్చిన ప్రతి సపోర్టింగ్ స్టాఫ్ కూడా సినిమా చూసేందుకు వచ్చారు" అని తన సంతోషాన్ని ఏమాత్రం దాచుకోకుండా సంజు వెల్లడించాడు. రజనీ ఫ్యాన్స్ ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా తమ ఆరాధ్య నటుడిపై అభిమానం వ్యక్తం చేయడంలో మాత్రం ఏమాత్రం వెనుకాడరని సంజు నిరూపించాడు.

# సల్మాన్ సారీ చెప్పడం మాత్రమే మార్గం: అనూప్ జలోటా



బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్‌పై కాల్పులు జరిగిన నేపథ్యంలో బాలీవుడ్ గాయకుడు, నటుడు అనూప్ జలోటా స్పందించారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన ఆయన.. బిష్ణోయ్ వర్గానికి సల్మాన్ ఖాన్ క్షమాపణ చెప్పాలని సూచించారు. ఈ వివాదానికి ముగింపు పలకాలంటే సల్మాన్ ఈ మేరకు నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. "ఈ కాల్పుల ఘటనతో తీవ్రంగా బాధపడ్డాను. ఇదంతా ఆగిపోవడానికి ఒకే ఒక మార్గం ఉంది. అదే సల్మాన్ ఖాన్ బిష్ణోయ్ వర్గానికి క్షమాపణ చెప్పడం. గతంలోనే సల్మాన్‌కు నేనీ సూచన చేశాను. ఆయన కారణంగా బిష్ణోయ్ వర్గం బాధపడింది. వారికి క్షమాపణ చెప్పడం ముఖ్యం. లేదంటే వారి బాధను ఈ రూపంలోనే చూపిస్తుంటారు. అప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి పనిచేసేవారు, వారి కుటుంబాలూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా సల్మాన్ ఓ నిర్ణయం తీసుకోవాలి" అని అనూప్ కోరారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at sunday web serives , H.NO 1-17 18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com